# About Principal.....

## Hai Children !



Shall I share a memorable incident of your prestigious **Vijay High School** with you?

One day I can't remember the exact date.... may be six years back .... I was coming to Vijay High School expecting to meet Ms. Amrutha Latha Madam.

The children were getting down from the school bus. They were all going in a line. Many lady teachers were standing here and there.

Suddenly a boy was stopped by a Madam. I too turned my face to see her. She called him and adjusted his folded tie. Within few seconds the boy joined his line. Though the madam spared few seconds... I wondered at her concern. I felt happy at her keen observation.

It may appear as a simple one. But it depicts her concern for children. Is it not a memorable one ?

Surely - I feel.

Do you too ?

Can you imagine the person ?

Right! It is your principal.... Vasantha madam.

Have you ever seen any such incident ?

***-Shankar. A***

సుమారు ఇరవై రెండేళ్ళ క్రితం అనుకుంటా - మా బాబు అడ్మిషన్ విషయంలో అమృతా మేడంని కలవడానికి- ఆర్మూర్ విజయ్ హైస్కూల్‌కి వెళ్లాను.

బయట గ్రౌండ్‌లో విద్యార్థులు మార్చ్‌పాస్ట్ చేస్తున్నారు. సన్నగా నాజుగ్గా మెరుపుతీగెలా వున్న ఓ యువతి వాళ్లకి ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తోంది. ఆ ఇన్‌స్ట్రక్షన్స్‌లో ఎక్కడా కరుకుదనం లేదు ! అరుపులు అంతకన్నాలేవు! తన సుతిమెత్తని వాయిస్‌తో పిల్లలకి అలసట తెలియనీయకుండా ఎర్రటి ఎండలో - అలవోకగా తర్ఫీదునిస్తోంది ! సుమారు వంద మంది పిల్లలు సుశిక్షితులైన సైనికులకి మల్లే మార్చ్‌పాస్ట్ చేస్తున్నారు ! వచ్చినపని మరిచిపోయి ఆ పిల్లల మార్చ్ పాస్ట్‌ని చాలాసేపు అలానే చూస్తుండి పోయాను.

మాటల సందర్భంలో - ఆమె గురించి ప్రస్తావిస్తూ "మీ పీయిూటీ చాలా టాలెంటెడ్" అన్నాను అమృతా మేడంతో - ఆ రోజు నేను చూసిన దృశ్యాన్ని వర్ణిస్తూ.

"ఆమె పీయిూటీ కాదు... స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్! అకౌంట్స్ చూస్తారు ! పేరు వసంత ! ఆమె గేమ్స్, కల్చరల్ యాక్టివిటీస్‌లో కూడా ఎక్స్‌పర్ట్! అవసరమైనపుడు - ఆమె ఈ పనులు కూడా చూసుకుంటారు" అన్నారు నవ్వుతూ.

"మీకు 'ఆల్ ఇన్ వన్' దొరికారన్నమాట ! మరి టీచింగ్..." అడిగాను.

"అప్పుడప్పుడు క్లాసులు కూడా తీసుకుంటారు - కానీ ఆమెకి ఈ మధ్యే పెళ్ళిసెటిల్ అయింది. నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్‌కి ప్రిన్సిపాల్‌గా వెళ్ళబోతున్నారు" అని చెప్పారామె.

నిజం చెప్పొద్దూ ఒక క్షణం... 'నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్ పిల్లలు ఎంత అదృష్టవంతులో కదా' అని జెలసీగా ఫీలయ్యాను.

ఆ తర్వాత మాక్కూడా నిజామాబాద్‌కి ట్రాన్స్‌ఫరయింది. బాబుని నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్లో చేర్పించాలనుకున్నాం. వసంతా మేడంని చూడాలనివున్నా - అడ్మిషన్ టైంలో అనివార్యకారణాలవల్ల నేను వెళ్ళలేకపోయాను.

ఒకసారి టాలెంట్‌షో నాడు - ఆమెని స్టేజీ మీద చూశాను. స్కూల్ రిపోర్టు చదువుతున్నారు. చక్కటి ఉచ్ఛారణ ! ఆమె ఇంగ్లీష్ ఎంతో బావుందనిపించింది.

'ప్రిన్సిపాల్ అంటే - అదీ - అలా ఆల్‌రౌండర్ అయి ఉండాలి' అనిపించి - తృప్తిగా ఫీలయ్యాను.

**-వి. మాధవి**

మ్యాప్స్, సైన్స్ పరికరాలు, పుస్తకాలు, పేపర్ క్లిప్పింగ్స్ ఎట్సెట్రా ఎక్కడ వుంచాలో, ఎలా భద్రపరచాలో బాగా తెలుసు విజయ్ హై స్కూల్ వాళ్ళకి! క్షణాలూ... నిమిషాల్లోనే కావలసిన వస్తువు చేతుల్లోకి వస్తుంది. వాళ్ళ 'డేటా ఫైలింగ్' అలాంటిది ! అందుకే ఈ సిల్వర్ జూబ్లీ 'ఫోకస్'లో ఇన్ని వివరాలు... ఇంత సమగ్రంగా 'ఫోకస్' అయ్యాయి!

**- ఎ. సంగీత**